## ఎమ్మెల్సీ కోదండరాంని కలిసిన నేతలు



కోదండరాంను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 21,ప్రభాతవార్త:** ఎమెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కొదండరాంను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. భాగ్యనగరంలో ఎమ్మెల్సి కొదండరాంను జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘనంగా సన్మానించి, గౌతమ బుద్ధుడి ప్రతిమను బహుకరించారు. మెదక్ నియోజకవర్గానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, శివ రాథోడ్, నవీన్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్‌లు ఉన్నారు.




## నేడు గుమ్మడిదల అంబేద్కర్ చౌరస్తాలో మహాధర్నా : చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతు రుణ మాఫీ పేరున చేస్తున్న అన్యాయంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన (నేడు) ఉదయం 9.30 గంటలకు గుమ్మడిదలలోని చౌరస్తాలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉంటూ అనేక పథకాలను అమలు చేసి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు రైతులను ఆదుకున్నారని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సుభిక్షంగా అభివృద్ధిలో ముందంజలో ఉన్న రాష్ట్రాన్ని గత 8 నెలలుగా అభివృద్ధిని ఆమడ దూరంలో ఉంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కార్పోరేటర్లు, మున్సిపల్ చైర్మన్‌లు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, అన్ని గ్రామాల కమిటీల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



బస్వాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభిస్తున్న పొన్నం

### ఆరోగ్యంగా ఉండాలంటే

## డాక్టర్ల సలహాలు పాటించాలి

### రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**కోహెడ, ఆగస్టు 22, ప్రభాతవార్త :** అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే డాక్టర్ల సలహాలు పాటించాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని బస్వాపూర్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు. పాతటైర్లు, పాతగోళాలు ఉంటే వాటిని తొలిగించాలన్నారు. నీళ్ల నిల్వలేకుండా చూసుకోవాలని దోమలను నివారించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి డాక్టర్లు చెప్పింది పాటించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో వంద శాతం గ్రామాల్లో 500 మంది ఒకేసారి తినే విధంగా స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. కోహెడ పిహెచ్‌సి డాక్టర్ నిమ్రా, బస్వాపూర్ ఉప కేంద్రం సాత్విక, మండల అదికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 'గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్' విజయవంతం చేయాలి

### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 21 ప్రభాతవార్త:** గ్రౌండ్ బెస్డ్ లెర్నింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మెదక్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో ఎంపిక చేయబడిన 20 మంది విషయ నిపుణులకు గణితం, భౌతిక శాస్త్రం, రసాయ శాస్త్రం, జీవశాస్త్రంలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాధికారితో కలిసి గ్రౌండ్ బేస్డ్ లర్నింగ్ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను అర్థవంతంగా నిజ జీవితంలో ఉపయోగించుకునే విధంగా తయారు చేయాలని, ఆ దిశగా కంటెంట్ రూపొందించాలని, వివిధ పాఠశాలల నుండి ఎంపిక చేసిన విషయ నిపుణులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరునుండి పదవ తరగతి వరకు తరగతుల వారీగా పైన తెలిపిన సబ్జెక్టుల వారిగా తయారు చేయాలని, తదుపరి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలు చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ పాఠశాలల నుండి వచ్చిన విషయ నిపుణులు పాల్గొన్నారు.

## సెట్విన్ చైర్మన్‌ను సన్మానించిన కలెక్టర్



సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డిని సన్మానిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**జహీరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డిని బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్‌గా గిరిధర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక మొదటి మారు అభివృద్ధి సమీక్ష సమావేశం ఇందిర క్రాంతి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గిరిధర్‌రెడ్డిని కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దమోదర్ రాజనర్సింహా, కొండా సురేఖ ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని సిఇవో తనిఖీ

**అల్లాదుర్గం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరషత కార్యాలయాన్ని బుధవారం జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఆకస్మకంగా తనిఖీ చేశారు. కార్యాయలంలోని 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా ఉంచిన అధికారులను సీఈఓ అభినందించారు. ప్రజా పాలన నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పర్యవేక్షకులు ఈ మల్లేశం, ఎంపిడిఓ శంకర్, జూనియర్ సహాయకులు సర్జాత్ అలీ తదితరులు ఉన్నారు.



మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న సీఈఓ ఎల్లయ్య

### మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖల

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. బుధవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావానికి ప్రజలు దూరంగా ఉండేలా పోలీసు, విద్యా, వైద్య, ఎక్సైజ్, వ్యవసాయ, డ్రగ్స్ నియంత్రణ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటుచేసి మాదకద్రవ్యాలు తీసుకోవడం మూలంగా జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించడంతోపాటు మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా నిఘాపెట్టాలన్నారు. మాదకద్రవ్యాల మూలంగా కలిగే నష్టాలపై చిన్నారులకు క్విజ్, ఉపన్యాసం, వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. ఊపాఠశాలలకు వంద మీటర్ల దూరంలోపు చాక్లెట్లు అమ్మేషాపులను తొలిగించాలన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్‌లాంటి ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన కూలీలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులైనా.. సమాచారమైనా 1908కు అందించాలన్నారు. సీపీ డా॥అనురాధ తదితరులు మాట్లాడారు. సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, ఆర్డీఓలు బన్సీలాల్, సదానందం, ఏసీపీ మధు, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ సుష్మి, విజిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

## నర్సాపూర్ రైతువేదికలో గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు

### మండల వ్యవసాయాధికారి దీపిక

**నర్సాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రుణమాఫీ రాని రైతులు నర్సాపూర్ రైతువేదికలో ఏర్పాటు చేసిన గ్రీవెన్ సెల్‌లో సంప్రదించి పట్టా పాస్ బుక్‌లోని తప్పులను సరిచేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి దీపిక తెలిపారు. బుధవారం నర్సాపూర్‌లోని రైతుల వేదికలో పట్టాపాస్ బుక్‌లతో తప్పులను సవరించె గ్రీవెన్‌సెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రీవెన్ సెల్‌లో రుణమాఫీ రాని రైతులు తమ పట్టా పాస్ బక్‌లను సరిచేయించుకున్నారు. ఈసందర్భంగా దీపిక మాట్లాడుతూ ఇప్పటివరకు నర్సాపూర్ మండలంలో మూడు దశలలో 7295 మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ జరిగిందని అర్హులైన రైతులందనికి రుణమాఫీ అందుతుందని అన్నారు. ఈమేరకు పట్టా పాస్ బుక్ లేనందున బ్యాంక్‌లో అకౌంట్ క్లోజ్ అవ్వడం, రుణం తీసుకున్న రైతు చనిపోవడం, కుటంభ నిర్ధారణ చేయవల్సి ఉండటం, అసలు కంటే వడ్డీ ఎక్కువ ఉండటం, అధార్ కార్డులో వేరే పేరు ఖాతాలో వేరె పేరు తపులుండటం వంటి సాంకేతిక కారణాల వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరుగలేదన్నారు. ఆందుకోసం ఇలా తప్పులున్న రుణమాఫీ రాని రైతులు పట్టా పాస్ తో పాటు ఇతర పత్రాలను గ్రీవెన్ సెల్‌లో రైతులు తమ పిర్యాదులను అందజేయాలన్నారు. ఈ గ్రీవెన్ సెల్ లో తప్పులను సరి చేసి ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### -వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు గజ్వేల్‌లో రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతుల రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధించి రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. కేవలం 40 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేదని, రుణమాఫీ కాని రైతులు బ్యాంకర్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. స్వయంగా రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకుంటున్నారని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ అయ్యేంత వరకు వారి వెంట ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మాజీ ఎంపిపి పాండు, రాష్ట్ర యూత్ నాయకుడు జుబేర్, మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కుమార్‌యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, నాయకులు కిరణ్‌గౌడ్, అహ్మద్, స్వామిచారి, రవిరెడ్డి, కరీం, బాకి స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దు : ఏడిఎ

**గజ్వేల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి బాబునాయక్ తెలిపారు. బుధవారం రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల జరగలేదన్నారు. ఆధార్‌లోని పేరు, అకౌంట్‌లో పేరు తేడాగా ఉండటం, బ్యాంకు అకౌంట్ చెల్లుబాటులో లేకపోవడం, పట్టా పాస్‌బుక్క నమోదు కాకపోవడం, ఆధార్ నెంబర్ తప్పుగా నమోదు అవడం, కుటుంబ నిర్ధారణ కాకపోవడం, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగ, ప్రభుత్వ పెన్షన్‌దారు ఉండడం, బ్యాంకులోను అర్హత కటాఫ్ తేదీ లోపల ఉండకపోవడం, రేషన్ కార్డు లేకపోవడం తదితర సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాకపోవచ్చని తెలిపారు. అర్హులైన రైతుల నుండి గ్రీవెన్స్ ఫిర్యాదులను మండల స్థాయిలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

**నర్సాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ డిమాండ్ చేశారు. బుధవారం నర్సాపూర్‌లోని పలు కళాశాలల విద్యార్థులతో ఆర్డీవో కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో చదువుతున్న గ్రామీణ విధ్యార్థులకు బస్ సౌకర్యం లేక కళాశాలలకు సరియైన సమయానికి రాలేక పోతులన్నారని ఈమేరకు నర్సాపూర్ ఆర్టీసి డిపో మేనేజర్ స్పందించి ప్రతి గ్రామానికి బస్‌సౌకర్యం కల్పించాలన్నారు. లేని పక్షంలో విద్యార్థులు కళాశాలలకు రాకపోవడంతో చదువుకు దూరమవుతున్నారని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం 6 సంవత్సరాల నుండి ఇవ్వవల్సిన పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు నియంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్ ల కోసం దరకాస్తులు చేసుకోగా 2019 నుండి రావడం లేదన్నారు. విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్‌లు జారీ చేయడం తప్ప ట్రెజరిరీలకు నిధులు విడుదల చేయడం లేదన్నారు. ఫీజలు చెల్లించక పోవడంతో ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడ్డం తుని తెలిపారు. రాష్ట్రంలో బిసి విద్యార్థులు ఎక్కువ ఫీజులు బకాయిలుండగా చెల్లించక పోగా చదువులకు స్వస్థి పలుకుతున్నారని అన్నారు. ఇప్పటి కైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించిపెండింగ్ లోనున్న స్కాలర్‌షిప్ లను, ఫీజు రీయంబర్స్‌మెంట్ లను వెంటనే విడుద ల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు జగన్, మండల నాయకులు రమేశ్ వర్ధన్, ప్రవీణ్, కిరణ్, ఆకాష్, రమేశ్, ప్రసాద్, క్రాంతి, హేమంత్ విద్యార్థులు తదితరులు ఊపాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## సాయుధ పోరాట వీరుడు మేర మల్లేశం

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట వీరుడు మేర మల్లేశం అని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మేర మల్లేశం చరిత్ర, పోరాటాలు, పాటలపై డాక్టర్ ముత్యం సంపాదకులుగా పరిశోద సంపాదకులు కవి అన్నవరం దేవేందర్ రచించిన పుస్తకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేర మల్లేశం సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ హౌజ్‌హెడ్ చైర్మెన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, హుస్నాబాద్ తహశీల్దార్ రవిందర్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధం

### -తాజా మాజీ సర్పంచి చిమ్ముల దీప



మాట్లాడుతున్న చిమ్ముల దీప

**గుమ్మడిదల, ఆగస్టు21 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అనంతారం గ్రామ పరిధిలో గత ఐదు సంవత్సరాల కాలంలో అక్రమాలు జరిగాయంటూ గ్రామ సర్పంచిగా ఉన్న చిమ్ముల దీప నరేందర్‌రెడ్డి సొంత కుటుంబ సభ్యులపై ఆరోపణలపై స్పందించారు. బుధవారం తాజీ మాజీ సర్పంచి దీప నరేందర్‌రెడ్డి, పాలకవర్గం గ్రామ ప్రజలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను సర్పంచిగా బాధ్యతలు నిర్వహించిన కొత్తలో గ్రామంలో నీటి సమస్యల ఎక్కువగా ఉండేదని, దాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని వివిధ స్థలాల్లో 1000 ఫీట్లకు పైగా బోర్లును వేయించామన్నారు. కరోనా వైరస్ వేగంగా విజృంభిస్తూ లాక్‌డౌన్ ఏర్పడిన సమయంలో రెండు సంవత్సరాల బిల్లులు రాక ఇబ్బందులను ఎదుర్కొన్నామని తెలిపారు. అనంతరం తాము చేసిన అభివృద్ధి పనులకు మాత్రమే బిల్లులను కేటాయించామని తెలిపారు. గ్రామంలోని శ్మశాన వాటిక, డంపింగ్ యార్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, రోడ్లు, అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, క్రీడా ప్రాంగణం ఇలా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాము పని చేశామని అన్నారు. ఇందుకు పరిశ్రమలు సహకారం అందించాని తెలిపారు. అలాగే సీజీఆర్ ట్రస్టు ద్వారా గ్రామంలోని దేవాలయాలను నిర్మించడంతో పాటు వివిధ అభివృద్ధి పనులను చేశామని తెలిపారు. పేద దళితులకు 33 దళితబంధు పథకాలు నలుగురికి బీసీ బంధు పథకాన్ని గత ప్రభుత్వం ద్వారా అందజేశామని గుర్తు చేశారు. తాము అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో 60 గ్రామసభలు నిర్వహించామని, ఏనాడు గుర్తు రాని లెక్క నేడు స్థానిక ఎన్నికలు రానున్న తరుణంలో ఎలా గుర్తుకు వస్తున్నాయని ప్రశ్నించారు. తాము అవినీతి చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి చర్యలపైకా సిద్ధంగా ఉన్నామని సవాలు చేశారు. సీజీఆర్ ట్రస్టు ద్వారా తాము చేసిన అభివృద్ధి పనులకు ఏనాడు బిల్లులను కేటాయించుకోలేదని అన్నారు. గ్రామ ప్రజల్లో తమకు ఉన్న ఆదరణను సహించలేక కొంత మంది ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తమపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌ఎడ్డి, జింక గోపాల్, మహేష్, లక్ష్మణ్, యాదవరెడ్డి, తాజా మాజీ పాలకవర్గం సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా

## మాల మహానాడు నిరసన ర్యాలీ



పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మాల మహానాడు కార్యకర్తలు

**జహీరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం భారత్ బంద్, రాస్తారోకో నిరసన కార్యక్రమాలు పట్టణంలో మాల మహానాడు కార్యకర్తలు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పట్టణంలోని ఆయా వీధుల గుండా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ వద్ద, బస్టాండ్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. రాజ్యాంగ సవరణ జరుపకుండా ఆర్టికల్స్ మార్చకుండా వర్గీకరణ చేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు. సుప్రీ తీర్పు క్రిమిలేయర్న్ అమలు చేయాలని చెబితే దాన్ని అమలు చేయమని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు. వెంటనే వర్గీకరణ క్రిమిలేయర్‌ను ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మొగులయ్య గౌతమ్, దుర్గయ్య, ఆకాష్, సమతా సైనికులు మహేష్, ఆయా ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కంది పంచాయతీ కార్యదర్శికి నోటీసులు

**కంది, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది గ్రామ పంచాయితీ కార్యదర్శి విద్యాధర్‌గౌడ్‌కు డిఎల్‌పిఓ అనిత బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. గ్రామంలో పారిశుద్య నిర్వహణ సక్రమంగా నిర్వహించడం లేదని, తడి పొడి చెత్త సేకరణ విషయంలో విఫలమయ్యారని, డంప్ యార్డ్ నిర్వహణ, ప్లాస్టిక్ కవర్‌లో నిషేధించడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ నోటీసులు జారీ చేశారు. అంకిత భావంతో విధులు నిర్వహించకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని డిఎల్‌పిఓ అనిత పంచాయితీ కార్యదర్శులకు హెచ్చరించారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

### మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 21 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బుధవారం డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతోపాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. మాదర ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధి అని, అది చాప కింద నిరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాలా కీలకమైందని అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారిని అరికట్టడానికి పోలీసులు, విద్యా సంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పరార్థాలకు దూరంగా ఉండాలని, యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాల నిర్మూలణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించం జరిగింది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యమని అన్నారు. మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. మత్తు పదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాల నుండి దూరం చేసేందుకు మనమందరం ప్రయత్నించాలని తెలిపారు.



ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు



సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**మర్కుక్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పత్తి నర్సింలు ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీతో రైతుల కళ్లలో ఆనందం నింపిన రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎంతో బాగున్నాయని కొనియాడారు. రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ శాఖ అధికారులను కలిసినట్లయితే పూర్తి వివరాలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వనం అంజనేయులు యాదవ్, పత్తి అంజనేయులు, పత్తి శంకర్, బలేని, కటికె బాబు, బి.కిష్టయ్య, వి.స్వామి, ఎండి.ఖలీల్, సత్యనారాయణ, బక్కల్ రాజు, బాలరాజు, బి.కుమార్, సంఘం నర్సింలు, దేవి రమేష్, జిట్ట బాలచందర్, బక్క యాదగిరి, యువజన కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు శ్యాంప్రసాద్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఆనంద్‌యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జ్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్కపట్లను సందర్శించిన మర్కుక్ ఎస్ఐ



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ దామోదర్

**మర్కుక్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో బుధవారం మర్కుక్ ఎస్ఐ దామోదర్ పోలీసు సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను, కంపెనీల పరిసరాలను పరిశీలించి గ్రామస్తులకు, కంపెనీలలో పనిచేసే కార్మికులకు గంజాయి, సిసి కెమెరాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ గంజాయితో పాటు ఇతర మాదక ద్రవ్యాలు, ప్రభుత్వం నిషేదించిన గుట్కాలు ఎవరైనా తీసుకున్నా, అమ్మినట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే పోలీసులకు తెలుపాలన్నారు. కంపెనీలలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను చేర్చుకున్నట్లయితే వారి ఆధార్, పూర్తి వివరాలను సేకరించి పనిలో పెట్టుకోవాలని సూచించారు. అలాగే పరిశ్రమల్లో, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సిసి కెమెరాలు ఉండడం వల్ల దొంగతనాలు, నేరాలు తగ్గుతాయని తెలిపారు.

## రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దు :ఏవో



రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఏఓ వసంతరావు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకంలో భాగంగా రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యం.వసంతరావు అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్ రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 లోపు పట్టా పాసుబుక్కుల పైరా వంట రుణాలు పొందిన రైతులు అందరు రుణమాఫీకి అర్హులని, వారందరికి ప్రభుత్వం రుణమాఫీ ఖచ్చితంగా చేస్తుందని అన్నారు. రుణమాఫీ కాని రైతులు ఎవరైనా ఉంటే ఆందోళన చెందకుండా వారి పట్టా పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు ఆయా గ్రామ ఏఈఓలకు అందజేయాలన్నారు. అదేవిధంగా బ్యాంకులో రుణం పొందిన రైతులు బ్యాంకు స్టేట్మెంట్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయాలి

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణాగౌడ్

**శివ్వంపేట, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదేశాలతో నేడు మండల కేంద్రమైన శివ్వంపేట సహకార సంఘం భవనం వద్ద ఉదయం 10 గంటలకు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ మొత్తం చేయాలనే డిమాండ్‌తో ధర్నా కార్యక్రమం ఉంటుందని, ధర్నా కార్యక్రమానికి మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త ధర్నా కార్యక్రమానికి వస్తున్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

## తహసీల్దార్ జ్ఞానజ్యోతికి సన్మానం

**వెల్దుర్తి, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** ఉత్తమ స్పెషల్ ఆఫీసర్ అవార్డు అందుకున్న మాసాయిపేట మండల తహశీల్దార్ జ్ఞానజ్యోతిని బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మాసాయిపేట యాదగిరి మాదిగ, తాజా మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాసాయిపేట తహశీల్దార్‌గా పనిచేస్తున్న జ్ఞానజ్యోతి ఉత్తమ స్పెషల్ ఆఫీసర్ అవార్డు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇలాంటి ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల గ్రామస్తులు, నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, ఇతర సామాజిక పనుల విషయంలో ప్రభుత్వం ఆమెను గుర్తించి ఉత్తమ అవార్డు అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధికారి నరేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు నరేష్ మాదిగ, శరత్, శ్రీకాంత్, శివ, పవన్, గ్రామ యువజన నాయకులు సంతోష్, బాలలతో పాటు పలువురు పాల్గొన్నారు.



తహసీల్దార్ జ్ఞానజ్యోతిని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# రిజర్వేషన్లు ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

### మాల ఐక్య కార్యచరణ కమిటీ జిల్లా కో కన్వీనర్ వెన్న రాజు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 21,ప్రభాతవార్త**

రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయం తీసుకునే హక్కు ఏ న్యాయస్థానానికి ఉండదని మాల ఐక్య కార్యచరణ కమిటి జిల్లా కో కన్వినర్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధారకార్యదర్శి వెన్న రాజు అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సి వర్గీకరణ తీర్పును నిరసిస్తూ భారత్ బంద్ పిలుపు మేరకు బుధవారం హుస్నాబాద్‌లోని కిరాణా, వర్తక, వాణిజ్య, వ్యాపార సంస్థలతో పాటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపినట్లు సూచించారు. ఈ బంద్ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ వాది పార్టీతో పాటు ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వారు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎస్సి వర్గీకరణ తీర్పును నిరసిస్తూ నినాదాలు చేసి మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే హక్కు న్యాయస్థానాలకు ఉండదని, పార్లమెంట్ తీర్మానం లేకుండా ఆర్టికల్ 341ని ఎలా సవరిస్తారని ప్రశ్నించారు. దేశ ప్రధానమంత్రి మోడీ మనువాద వారసుడిలా దేశంలోని దళితులను విడదీసి రిజర్వేషన్‌లు ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు తీర్పు అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచేలా ఉందని విమర్శించారు. బంద్‌కు సహకరించిన ప్రజలతోపాటు విజయవంతంచేసిన బిఎస్‌పి నాయకులకు ఆయక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు బోజు రవిందర్, బిఎస్పి జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, వేల్పుల రాజ్‌కుమార్, గిరిజన సంఘాల బాధ్యులు గుగులోతు రాజునాయక్, యాస శ్రీనివాస్, బాలయ్య, రాజు, సదానందం, తిరుపతి, ఆరే కిషోర్, వెంకట స్వామి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెన్న రాజు



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## పూర్తిగా రుణమాఫీ చేయాల్సిందే : పోగుల రాజు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 21,ప్రభాతవార్త:**

రైతులు తీసుకున్న రుణాలకు ఎలాంటి షరుతులు లేకుండా పూర్తిగా రుణమాఫీ చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలన్నారు. ప్రతి ఒక్క రైతును ఆదుకోవాలన్నారు. పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ జరుగకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దశరథ్, జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు మూర్తి శంకర్, మండల ఉపాధ్యక్షుడు మేడి శ్రీను, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, బూత్ కార్యకర్తలు నారాయణ, నర్సింహులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కెజి రెడ్డి కాలేజీలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

**మొయినాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త** కేసిరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాసంవత్సరానికి బిటెక్ మొదటి సంవత్సరం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చైర్మన్ అనురాగ్ విశ్వవిద్యాలయం ముఖ్య అతి థిగా హాజరయ్యారు. రెగ్యులర్ హాజరు సంపూర్ణ అభివృద్ధి మరియు సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యతను అతను నొక్కి చెప్పాడు. అతని చిరునామాను అనుసరించి ఎల్ఎన్ కేజి రెడ్డి కళాశాల చైర్మన్ కె కృష్ణా రెడ్డి కేజీఆర్ సిఇటి డైరెక్టర్ డాక్టర్ రోహిత్ కందకట్ల కళాశాలలో అందుబాటులో ఉన్న వ్యవస్థాపక అవకా శాలపై చర్చించారు. అనంతరం డాక్టర్ సాయి సత్యనారాయణ రెడ్డి పాటించాల్సిన ఆవశ్యక నియమాలన వివరిచి కార్యాక్రమం ముగిసింది. డాక్టర్ ఎంఎన్ వైస్ ప్రిన్సిపల్ మరియు అకడమిక్స్ డీన్ నర్సయ్య తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు స్వాగతం పలికారు.

## మొయినాబాద్ మండలానికి నూతన ఎంఈవోగా శంకర్

**మొయినాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త** మొయినాబాద్ మండలానికి నూతనంగా శంకర్ ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. రెగ్యులర్ బదిలీలో భాగంగా శంకర్ పరూక్నగర్ మండలం నుంచి మొయినా బాద్ మండలానికి మండల విద్యాధికారిగా బదిలీలో భాగంగా మొయి నాబాద్‌కు బాధ్యతలు తీసుకున్నారు. అభివృద్ధి అధికారి మండల అభివృది ్ధఅధికారి సంధ్య ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. మొయి నాబాద్‌కు గత 15 సంవత్సరాలుగా వెంకటయ్య మొయినాబాద్ మం డలానికి విధులు నిర్వహించారు. వెంకటయ్య మండలంలోని కనకమా మిడి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేస్తూనే మొయినాబాద్ మండల ఎంఈవోగా విధులు నిర్వహించారు. మండలా నికి ఎట్టకేలకు 15 సంవత్సరాల తర్వాత ఎంఈవోగా శంకరయ్య బాధ్య తలు స్వీకరించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మండల సిబ్బంది తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

## వెల్జాల్‌లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**తలకొండపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గ్రామాలో వ్యాప్తిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య శిబిరంఏర్పాట చేయడం జరిగింది. ఉప్పల డాక్టర్ అచల్ మరియు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యం ఆధ్వర్యంలో 461 మంది రోగులకు జనరల్ మరియు బిపి షుగర్ పరీక్షల చేసి జలుబు దగ్గు గొంతు నొప్పి వైరల్‌ఫీవర్ వంటి వ్యాధుల భారిన రోగులకు 461 మం దికి మందులు అందజేయడమే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గ్రామ మాజీ సర్పంచ్ సిఎల్ సంగీత శ్రీనివాస్ యా దవ్ రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పికో ఆప్షన్ మెంబర్ ముజిబుర్ రహ్మాన్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మాజీ ఎంపిటిసి అంబాజీ పిఏసిఎస్ చైర్మన్ కోన రవికుమార్ సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్‌యాదవ్ నాయకులు నరేందర్‌గౌడ్ వెంకట్‌రెడ్డి విజయ్ కుమార్ లక్ష్మీ నారా యణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో నిరసన తెలుపుతున్న టిపిటిఎఫ్ నాయకులు

## దుండగులను కఠినంగా శిక్షించాలి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ మౌమితను అత్యంత అమానుషంగా అత్యాచారం చేసి హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ మాట్లాడుతూ కోల్‌కతాలోని ఆర్జీకర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థినిని ఈనెల 9వ తేదీన అత్యంత దారుణంగా హింసించి, అత్యాచారం చేసి హత్య చేశారని, మహిళలకు ఎలాంటి రక్షణ కల్పించలేని పాలకుల, అధికార యంత్రాంగం యొక్క ఘోర వైఫల్యం మరొకసారి వెల్లడైందని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో, ఆసుపత్రుల్లో మహిళా వైద్యులు, నర్సుల ఉద్యోగ రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు రామచంద్రం, రాజులు, విద్యాసాగర్, పాపిరెడ్డి, శంకర్, పర్వతం నర్సయ్య, రాజయ్య, తాళ్ల నాగరాజు, పిల్లి రాములు, మెట్టు రాములు, భాస్కర్, నర్సింలు, తుమ్మ సత్యం, శ్రీధర్, లక్ష్మయ్య, శ్రీనివాస్, కృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన నిందితులను

## కఠినంగా శిక్షించాలి : శాఖమూరి యాదగిరి

**నర్సాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** కలకత్తాలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని హోలీయో దాసరి హక్కుల పోరాట సమితీ మాజీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో ఆర్జికల్ గవర్నమెంట్ వైద్యకళాశాలలో సెమినార్ హాల్‌లో ఈ నెల 9 న డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు రోజురోజురు తీవ్ర మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి తక్షణమే నిందితులను శిక్షించాలని అన్నారు. ఇటువంటి ఘటనలు బయటకు రాకుండా కాపాడడంలో పెద్దల పిల్లలున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయన్నారు. ఈ మేరకు ఈ ఘటనలో నిజానిజాలను నిగ్గు తేల్చి ఎంతటి పెద్దల పిల్లలైన చట్టపరంగా కఠినంగా శిక్షించాలని హోలీయో దాసరి హక్కుల పోరాట సమితీ మాజీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శాఖమూరి యాదగిరిడిమాండ్ చేశారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 21,(ప్రభాతవార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరణ సాధ్య మవు తుందని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం చౌదరిగూడ గ్రామంలో మొక్కలు పెంచేందుకు తీస్తున్న గుంతలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలని ఆయన సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారంగ ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టేంట్లు అక్షమ్మరెడ్డి, దేవోజి, ఫీల్డ్ అసిస్టేంట్లు లింగంగౌడ్. హన్మంత్‌రెడ్డి, ఉమావతి, రాషోద్దిన్, తదితరులు పాల్గారు.

## ఎల్ఆర్ఎస్ 2020పై హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ 2020 కొరకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పి వేమన రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ 2020పై సమస్యల పరిష్కారానికి అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి చర్చించినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ సమస్యల పరిష్కారానికి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సమావేశంలో చర్చించినట్లు తెలి పారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్లాట్ల యాజమానులు ఎల్ఆర్ఎస్‌పై ఎమైనా సమస్యలుంటే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని తెలిపారు. హెల్ప్‌డెస్క్ ఇంఛార్జిగా రామ్ కమల్ సెల్‌ఫోన్ నెంబరు 7893960904కు ఫోన్ చేసి తగిన సలహాలు పొందగలరని కమిషనర్ తెలిపారు.

# మాదకద్రవ్యాల జోలికెళ్లకండి : గజ్వేల్ రూరల్ సిఐ

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):**

విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల జోలికి పోయి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం వర్గల్‌లోని జవహర్ నవోదయ విద్యాలయలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో నానాటికి పెరిగిపోతున్న హింసకు, అసహజ సంఘటనలకు, రోడ్డు ప్రమాదాలకు కారణం మాదకద్రవ్యాల వినియోగమేనని అన్నారు. సరదా కోసం మాదకద్రవ్యాలను తీసుకుంటే అవి అలవాట్లుగా రూపుదిద్దుకొని మానవ జీవితాన్ని పతనావస్థకు చేరుస్తాయన్నారు. ఈ విషయంలో విద్యార్థులు అప్రమత్తతతో మెలగాలని తాము మాదకద్రవ్యాలు వినియోగించకపోవడమే కాకుండా వాటిని ఉపయోగించే వారికి కూడా అవగాహన కల్పించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబ వ్యవస్థ, సామాజిక వ్యవస్థ నిర్వీర్యం అవుతున్నాయన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన జీవితం గడపాలని ఆయన అభిలాషించారు. నవోదయ విద్యాలయలో మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, దానిలో విద్యార్థులే సభ్యులుగా ఉండి పాఠశాలలో గాని పాఠశాల పరిసరాలలో కానీ ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించడం వంటి వాటిని తమ దృష్టికి తీసుకువస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ దాసి రాజేందర్ మాట్లాడుతూ తమ విద్యాలయలో ఎటువంటి మాదకద్రవ్యాలు ఉపయోగించడంలేదని ఆయన ఘంటాపథంగా తెలియజేశారు. ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న, ప్రభావితం చేస్తున్న మూడు ముఖ్య విషయాలలో ఒకటి సినిమా, రెండు మీడియా, మొబైల్ సంస్కృతి అని వీటిలో ఉన్న మంచిని మాత్రమే గ్రహించి చెడును వదిలేయాలని, తమ విద్యార్థులు ఎప్పుడూ సమాజ విలువలు కాపాడడంలో ముందుంటారని ఆయన వివరించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, సిఎంవి శేషు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి



శ్రీరేణుకా ఎల్లమ్మ కళ్యాణం జరిపిస్తున్న దృశ్యం

## గౌరారంలో శ్రీరేణుకా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):**మండల పరిధిలోని గౌరారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామంతో పాటు వివిధ ప్రాంతాల నుండి గౌడ కులస్తులు, బంధువుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** సీతారాంపల్లితాండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బానోతు ఆంజనేయులు బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి చెట్టిపల్లి అనిల్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నాయకులు సల్మాన్, పిట్ల రాజు, గోపాల్, సాయికుమార్, సురేష్, సుధాకర్, వినోద్, నవీన్, కుమార్ ఉన్నారు.

## మధ్యాహ్న భోజన సమస్యలు పరిష్కరించాలి : టిపిటిఎఫ్

**కంది, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్దనూర్ తండా, ఇప్పలగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలకు అక్షయ పాత్ర ద్వార విద్యార్థులకు మధ్యాహ్న భోజనంను అందించాలని టిపిటిఫ్ మండల శాఖ డిమాండ్ చేసింది. టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు యం సోమశేఖర, సంజీవయ్య, కుమ్రుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌భాస్కర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జనార్ధన్, సిద్దేశ్వర్, నాయకులు యాదగిరి, నర్సింలు, వసీం తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్

**పాపన్నపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. బుధవారం మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే అన్ని రంగాల్లో అవగాహన పొందేలా విద్యార్థులు చొరవ తీసుకోవాలన్నారు. క్రమ శిక్షణకు మూరుపేరుగా ఉండాలని సూచించారు. సెల్ ఫోన్‌లకు వచ్చిన ఓటిపిలు ఎవరికిచెప్పకూడదని కుటుంబసభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు వెంకటేశం, అంజాగౌడ్, యాదయన, మోహన్‌రావు, మంగ నరసంహులు, ఇందిర పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి



పాపన్నపేటలో ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ శ్రీరాం

**పాపన్నపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:** వైద్య సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని, అలక్ష్యం వహంచిన వారిపై చర్యలు తప్పవని జిల్ల వైద్యాధికారి శ్రీరాం హెచ్చరించారు. బుధవారం పాపన్నపేట ఆరోగ్య క్షేంద్రాన్ని శ్రీరాం పరిశీలించారు. విధులకు వైద్యాధికారులు సారిక, ప్రదీప్‌లు డుమ్మాలు కొట్టడంతో డిఎంహెచ్ఓ శ్రీరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాం మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగ్యూ, మలేరియాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పొంది ఉండాలని, వ్యాధులకు దూరంగా ఉండేందుకు పరిశుభ్రతను పాటించాలన్నారు. వ్యాధుల బారిన పడిన లక్షణాలు కానవస్తే డాక్టర్లను సంప్రదించి చికిత్సలు అందుకోవాలన్నారు. ఆసుపత్రిలోని రికార్డులను శ్రీరాం పరిశీలించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ చందర్, సిబ్బంది సంపత్, శ్రీనివాస్‌రెడ్డి, ఎఎన్ఎం మంజుల తదితరులు ఉన్నారు.

## రాజును పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్ మచ్చెందర్

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాప్ట(కె) తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు రాజు కిడ్ని సమస్యతో అవస్థలు పడుతన్నట్లు తెలుసుకుని బుధవారం రాజును గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చెందర్ పరామర్శించారు. మచ్చెందర వెంట, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ బాధ్యులు లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, కృష్ణరెడ్డి శంకర్‌గౌడ్, పండరి, జగతి రాజు, సంతోష్‌రెడ్డి, గుజ్జపు శ్రీనివాస్, గుజ్జపు జ్ఞానేశ్వర్, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ సాగర్, సంతోష్, అభి పవార్, బాషిత్ తదితరులు ఉన్నారు.

## చెరువుకు మరమ్మతులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 21,ప్రభాతవార్త:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులకు, కుంటలకు నీరు చెరుకుంటున్నాయి. మండల పరిధి జంగరాయి గ్రామంలో చెరువు మత్తడి కాలువ తెగిపోవడంతో మాజీ పీఎసీఎస్ చైర్మన్ ఆవుల గోపాల్‌రెడ్డి, గ్రామస్తులు ఇరిగేషన్ డిప్యూటీ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎఈ ప్రదిప్‌లకు సమాచారం ఇవ్వడంతో వారు సిబ్బందితో వచ్చి మరమ్మత్తులు చేపట్టారు. కాగా సకాలంలో స్పందించిన ఇరిగేషన్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



చెరువు మత్తడికి మరమ్మతులు చేపడుతున్న ఇరిగేషన్ అధికారులు

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం గౌరారం రాజీవ్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగింది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కథనం ప్రకారం గజ్వేల్ పట్టణానికి చెందిన చిక్కుడు కిరణ్(30) మరో నలుగురు వ్యక్తులతో కలిసి గౌరారంలో ఉన్న 7హిల్స్ హోటల్‌కు ప్లెక్సీలు కట్టడానికి పనికి వచ్చారు. కాగా మంగళవారం రాత్రి 1.45 గంటల సమయంలో ప్లెక్సీలు పట్టుకొని హోటల్ వద్ద నుండి రాజీవ్ రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా ప్రజ్ఞాపూర్ నుండి హైదరాబాద్ వెళ్తున్న గుర్తుతెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో కిరణ్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని తండ్రి చిక్కులు నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తక్షణమే చేయాలి

## ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్

**కొల్చారం, ఆగస్టు 21ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం కొల్చారం మండలంలోని సంగాయిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ తీర్పుని ప్రకటించడం జరిగిందని, 30 సంవత్సరాల మాదిగలపోరాటంలో ఎంతోమంది అమరులయ్యారని అన్నారు. అమరవీరులు అందరికీ పాదాభివందనాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. మేం చేసే కార్యక్రమానికి సంఘీభావం, మద్దతు తెలిపిన రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజంపురం ప్రభాకర్‌గుప్త, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన్నగారి ఆగంగౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శులు ఎర్రోళ్ల సంజీవయ్యమాదిగ, సుల్తానగారి కృష్ణమాదిగ, జిల్లా నాయకులు పెద్దలింగన్నగారి నాగయ్య, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్, పెద్దలింగన్నగారి కిష్టయ్య, ముర్షత్, తాజా మాజీ వార్డు సభ్యులు పిఎల్. రాజు, దుర్గేష్, అనోక్, కె. రాజు, ప్రతాప్, గిరి, జాన్, సీహెచ్. రాజు, సన్నీ, కిషోర్, కార్తీక్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు



నవాబుపేటలో సర్వే నిర్వహిస్తున్న అధికారుల బృందం

## గ్రామాలలో ప్రారంభమైన సీజనల్ వ్యాధుల సర్వే

**హత్నూర ఆగస్టు 21, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులపై సర్వేను బుధవారం నుంచి హత్నూర మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరక గ్రామాలలో స్థానిక అధికారుల బృందం ఇంటింటికి తిరిగి వివరాలను నమోదు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడి కార్యకర్త, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశవర్కర్, గ్రామ సంఘాల ప్రతినిధితో కూడిన బృందం సీజనల్ వ్యాధులపై సర్వే నిర్వహించి, ఇంటి యజమానులతో సంతకాలు తీసుకుంటున్నారు. పదిరోజుల్లోగా సర్వే చేసి పూర్తి వివరాలు పంపించాల్సి ఉంటుందని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

## బాడీ బిల్డర్ శ్రీకాంత్‌కు సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**రామాయంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించిన రామాయంపేట పట్టణానికి చెందిన శ్రీకాంత్‌ను స్థానికులు సన్మానించారు. ఈనెల 17న శంషాబాద్‌లో జరిగిన ఐసిఎన్ ఇంటర్నేషనల్ షోలో ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీకాంత్ ట్రెనర్‌గా ఉన్న ఫైట్ టు ఫిట్ జిమ్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పుట్టి రాజు, డాక్టర్ సతీష్, టీఆర్ఎస్ నాయకులు స్వామి మాట్లాడుతూ శ్రీకాంత్ బాడీబిల్డింగ్‌లో ప్రతిభ చూపడం రామాయంపేటకు గర్వకారణం అన్నారు. పతక విజేత శ్రీకాంత్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన గురువులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాసుల లింగం, పూర్ణచందర్, శ్రీశైలం, శ్రీనివాస్, చంద్రశేఖర్, సంతోష్, ప్రసాద్, రంజిత్, గట్టుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేపు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్

**రామాయంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పట్టణంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులకు, దేవాలయాలకు రక్షణ కల్పించాలని కోరుతూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రేపు బంద్‌కు పిలుపునిచ్చారు. రేపు ఉదయం నుంచి రాత్రివరకు అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయలను స్వచ్ఛందంగా మూసివేయాలని కోరారు. మీడియా సమావేశంలో బీజేపీ, ఏబీవీపీ నేతలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ బాల్‌రెడ్డి

**రామాయంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదవ ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మాదవద్రవ్యాలు వాడటం వల్ల జరిగే అనర్థాలు, నష్టాలు, తదనంతర ఆరోగ్య ప్రభావాలపై విద్యార్థులకు వివరించారు. ఎస్ఐ బాల్‌రెడ్డి, ఏఎస్ఐ మల్లిఖార్జున్‌లు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే ఇటువంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తుకు మంచి పునాది వేయవచ్చని వివరించారు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంపట్ల ప్రధానోపాధ్యాయులు రామ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపి రఘునందన్‌రావును కలిసిన బిజెపి నాయకులు



ఎంపి రఘునందన్‌రావును కలిసిన మండల బిజెపి నాయకులు

**కొల్చారం, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావును బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి కొల్చారం మండలంలో ఉన్న వివిధ సమస్యల గురించి మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, చిన్నఘనపూర్ బూత్ అధ్యక్షులు మంద మహేష్, మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నాయికోటి మహిపాల్ తదితరులు చర్చించడం జరిగింది. వచ్చే నెలలో కొల్చారం మండలంలో పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగిందని వారు తెలిపారు.

## ఆలె నరేంద్ర సేవలు చిరస్మరణీయం : కోణం విఠల్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:** బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి దివంగత ఆలె నరేంద్ర చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దివంగత ఆలె నేంద్ర జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ప్రాంతానికి ఆలే నరేంద్ర ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో అన్ని విధాలా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ నిలిచిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, సుభాష్, ఎర్ర శ్రీహరి, బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నరేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పిస్తున్న దృశ్యం

## ఝరాసంగంలో భారీ వర్షం-నిండిన కాలువలు

**ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో బుధవారం భారీగా వర్షం కురియడంతో రోడ్లు, కాలువలు నిండుకుపోయాయి. రోడ్ల మీదకు మురుగు నీరుచేరుకోవడంతో ప్రయాణానికి పాట్లు పడాల్సి వచ్చింది. గ్రామంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ కొత్త సత్రము ముందు సిసి రోడ్డుపై మురుగు కాల్వలోకి నీరు చేరడంతో ఆయా ప్రాంతాల నుంచి ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు అవస్థలు పడ్డారు. మురుగు కాల్వల్లో చేరిన నీటిన తొలగించాలని, లేకుంటే అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని ప్రజలు సంబంధితులకు సూచించారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటాలి : ఎంపిడిఓ



అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఎంపిడిఓ మల్సూర్ నాయక్

**సిర్గాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి అమ్మ పేరున ఒక మొక్కను నాటాలని ఎంపిడిఓ మల్సూరి నాయక్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయలో ఈజీఎస్ పనులు, శానిటేషన్, డెంగ్యూ నివారణ, ఫీవర్ సర్వే, మొక్కలు నాటే కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు సవ్యంగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఎపిఓ బస్వరాజ్, బ్రహ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, సహాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా కమిటీ ఎన్నిక



నూతన కమిటీ

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22,ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కమిటిని ఎన్నుకున్నారు. రాష్ట్ర చైర్మన్ అనువోజు వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఉద్యమ కళాకారుల కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పిన్నింటి దాసు, ఉపాధ్యక్షులుగా బొల్లం రాజేష్, కొమ్ము రమేష్,ప్రధాన కార్యదర్శులుగా కళా ప్రసాద్, ఎర్రవెల్లి శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ఇనుప సురేష్, సోము నరేష్, కార్యదర్శిగా చిన్నకొండవెళ్ళ పరమేష్, కమిటీ గౌరవాధ్యక్షులుగా చేరువాపూర్ పెద్ద యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశం తెలిపారు. కళాకారులు గణేష్, వెంకటయ్య, విధుమౌళి, బిక్షపతి, శ్యాంసుందర్, రాకేష్, రేణుక, ఎల్లం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొరివి కృష్ణస్వామి విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల

**బెజ్జంకి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఈనెల 25న జిల్లా కేంద్రంలో హైదారాబాద్ తొలి మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ముదిరాజు కులస్తులు, బహుజనులు అధిక సంఖ్యలో హాజరుకావాలని చీలాపూర్ గ్రామ మాజీసర్పంచ్ రావుల మొండయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణస్వామి విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొరివి కృష్ణస్వామి 1922లో ముదిరాజ్ మహాసభ అని సంఘాన్ని ఏర్పాటు చేసి నిజాం హయాంలో ముదిరాజుల అందరిని ఏకం చేసిన మొదటి వ్యక్తి అన్నారు. హైదారాబాద్ మొదటి మేయర్‌గా పని చేసిన వ్యక్తి అన్నారు. హైదారాబాద్ నగరానికి టౌన్ ప్లాన్‌ను అందించిన గొప్ప మహనీయుడన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో కొరివి కృష్ణస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బోనాల శ్రీనివాస్ ముదిరాజ్, రావుల కనకయ్య, కొరివి తిరుపతి, రావుల ప్రశాంత్, ఆట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన కాంగ్రెస్ నేత

**జహీరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండలంలోని సత్వార్ గ్రామానికి చెందిన చిట్టేపు చంద్రకాంత్ కాళ్లకు అయిన గాయానికి మెరుగైన చికత్స అందుకునేందుకు 40 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును, పస్తాపూర్ గ్రామానికి చెందిన గుజేరి రాములుకు 50 వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర సెట్విన్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కృషితో కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డిలు అందచేశారు. బాధితులు అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు గిరిధర్‌రెడ్డి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా స్పందించిన వెంకట్‌రెడ్డి బాధితులు మెరుగైన చికత్స అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ పథకంలో డబ్బులను మంజూరు చేయించారని గిరిధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు చంద్రశేఖర్, శుక్లవర్ధన్‌రెడ్డి, యువజన నాయకులు అశ్విన్ పాటిల్, నరసంహాయాదవ్, నాగిరెడ్డి, రాజ్‌కుమార్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్గోయి జడ్పీహెచ్ఎస్‌లో తాగునీటి సౌకర్యం



తాగునీటి వసతిని ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయులు

**ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన నీటి సౌకర్యాన్ని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు తాగు నీటి కొరకు పడుతున్న పాట్లను గ్రహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల, గ్రామ ప్రముఖులు సమిష్టిగా కృషి చేసి తాగునీటి వసతి ఏర్పాటయ్యేలా చేశారు. బోరు పంపు నుంచి పైప్‌లైన్ అమర్చి పాఠశాలలోని వాటర్ ట్యాంక్‌కు కనెక్షన్ ఇవ్వడంతో పాఠశాలకు తాగునీరు సరఫరా అవుతోంది. పాఠశాలకు తాగునీటటి సౌకర్యం కల్పించడంతో విద్యార్థుల ఆనందం వ్యక్తం చేస్తూ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు పొడిగింపు

**హుస్నాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్యాయన కేంద్రం,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూర విద్య ద్వార బిఏ,బికాం,బిఎస్సి డిగ్రీ కోర్సులలో చేరేందుకు ఈనెల 31 వరకు గడువు పొడగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు.విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ వరకు చదివి చదుదుకునేందుకు అవకాశంలేని విద్యార్థులతో పాటు కళాశాలకు వెల్లలేని ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 7989396263నంబర్‌కు సంప్రదించాలన్నారు.

## రైతులు సబ్సిడీ యూరియాను సద్వినియోగం చేసుకోవాలి

### చేర్యాల పిఎసిఎస్ చైర్మన్ మేరుగు కృష్ణగౌడ్



యూరియాను దించుతున్న హమాలీలు

**కొమురవెల్లి, ఆగస్టు 22,ప్రభాతవార్త :** చేర్యాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రైతులకు సబ్సీడిపై యూరియా అందించడం జరుగుతుందని చైర్మన్ మేరుగు కృష్ణగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని ఐనాపూర్‌లో చేర్యాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో లారీ యూరియా బస్తాలను అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సీడి రూపంలో 45 కిలలో బ్యాగ్‌ను రూ.280కి అందివ్వడం జరుగుతుందన్నారు. ఫర్టిలైజర్ షాపుల్లో 300 నుంచి 320 వరకు యూరియా బస్తాను అమ్ముతున్నారని తెలిపారు. పిఎసిఎస్ నుంచి సబ్సీడిపై అందించే యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జయరాములు,మల్లం శ్రీవాస్, మల్లం మహిపాల్, అచ్యుత్‌రెడ్డి, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రామచంద్రాపురం గ్రామ అధ్యక్షుడిగా బత్తుల

**కోహెడ, ఆగస్టు 22, ప్రభాతవారన్త:** మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన బత్తుల రాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఎన్నికైన నియామక పత్రాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య చేత అందుకున్నారు. ఉపాధ్యక్షునిగా ముల్కల అరవింద్, ప్రధాన కార్యదర్శిగా అన్నాడి శ్రీనివాస్‌రెడ్డిలు ఎన్నిక య్యారు. కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజు శంకర్, హుస్నాబాద్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి పూర్తి సహకారం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 21 ప్రభాతవార్త:** పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామంలో శ్రీకళ్యాణ సీతారామ స్వామి దేవాలయం జీర్ణోద్ధారణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజవకర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించడంతో పాటు 100 కు పైగా మసీదులు, చర్చిలు నిర్మించి ప్రతి ఒక్కరిలో దైవ చింతనను పెంపొందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పడమటి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు పుట్ట నర్సింగరావు, మాజీ ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఇందుల సురేందర్‌రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేందర్‌గౌడ్, మూడు చింతల నరేందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తులసిదాస్, చిమ్ముల నరసింహారెడ్డి, మద్ది విజయభాస్కర్‌రెడ్డి, హుస్సేన్, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకళ్యాణ సీతారామస్వామి దేవాలయం జీర్ణోద్ధారణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మహిపాల్‌రెడ్డి

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కంగ్టి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో బుధవారం సంగారెడ్డిలోని సహారా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండం ఆనందంగా ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్‌రాజనర్సింహా సహకారంతో కంగ్టి పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా మార్చడంతో పాటు ఐసియు కేంద్రాన్ని త్వరలో నిర్వహిస్తామన్నారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్, జనరల్ ఫిజిషియన్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మల ధవఖాన డాక్టర్ శంకర్, మాజీ సర్పంచ్ నాగనాథ, మాజీ ఎంపిపి దామ నాగన్న, మాజీ సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, సిద్దేశ్వర ఆలయ కమిటి చైర్మన్ దారం వెంకన్న, గండయ్యస్వామి, గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాయ్, మండల రైతు అధ్యక్షులు బసరెడ్డి భూంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాథోడ్ లక్ష్మణ్, రాంకిషన్ పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆయుష్ వైద్య శిబిరం

**పెద్దశంకరంపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఆయుష్ ఆధ్వర్యంలో వృద్ధులకు బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక యునాని డిస్పెన్సరీ ఆవరణలో నిర్వహించిన వైద్యశిబిరంలో ఆయుష్ వైద్యులు రజిని, యునానీ వైద్యురాలు కమీరున్నీసాలు వృద్ధులకు మధుమేహం, రక్తపోటు, కంటి, వినికిడి, జీర్ణశయాంతర సమస్యలు, శ్వాసకోశ సమస్యలు, జననేంద్రీయ, మూత్ర సంభందిత వైద్య సేవలకు సంభందించిన పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టులు ప్రియా కుమారి, సుష్మిత, సిబ్బంది జాఫర్, దశరథ్, సాయిలు ఉన్నారు.

## భూమలు కొనేముందు జాగ్రత్త వహించాలి : ఎస్ఐ

**సిర్గాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** గుట్టల మీద ఉన్న భూములు, సేద్యానికి పనికిరాని భూములు, ప్రాజెక్టుల్లో మునిగిన భూములకు ఉన్న రెవెన్యూ పట్టా పాసుపుస్తకాల్లో ఉన్న భూములను కొనేముందు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. భూములు కొనేముందు భౌతికంగా ఉందా లేదా అనే విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి భూములను కొనుగోలు చేయాలన్నారు. పట్టా దారులు లేకుండా దళారులు మాట్లాడి భూములకు కొనుగోలు చేస్తే నష్టాల పాలు కాకతప్పదని సూచించారు. భూములు కొనేముందు గ్రామంలో తమకు గుర్తున్నవారితో చర్చించి వివరాలు తెలుసుకుని సదరు భూములను కొనుగోలు చేయాలన్నారు.

## యువత డ్రగ్స్‌కు అలవాటు పడద్దు : ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

**పెద్దశంకరంపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు, గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ శంకర్ సూచించారు. బుధవారం పట్టణంలో యువతకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను, శిక్షలను ఈ సందర్భంగా వివరించారు.

## గొల్లపల్లిలో ఉచిత వైద్యశిబిరం

**కొండాపూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్‌లో సుమారు 100 మందికి పైగా రోగులకు ఈసీజీ, షుగర్, బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలు కలిగి ఉందని, ప్రతి పేద వాడు వైద్యం చేయుచుకునే విధంగా ఉంటుందని, రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్‌కి రెఫెర్ చేసి కావాల్సిన ట్రీట్‌మెంట్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. మౌనిక, డా. హరిత, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, వార్డు సభ్యులు సత్యనారాయణ, గ్రామ పంచాయితీ కార్యదర్శి నౌషాద్ ఫాతిమా, హాస్పిటల్ సిబ్బంది రాములమ్మ, దిరాయ్, చౌలదీప్, ప్రభుదాస్, మోహన్, సమేల్ పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంఇవో



మాట్లాడుతున్న మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, చిన్నఘనపూర్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను బుధవారం మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, ఉపాధ్యాయులు తరగతి వారిగా విద్యా ప్రమాణాలు పెంచాలని, విద్యార్థి సామర్థ్యాల సాధనకై బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలని సూచించారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని చెప్పారు. ఈ నెలలో జరిగే పేరెంట్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని, వారికి పాఠశాల విద్యార్థుల స్థాయిని వివరించాలని, డ్రాఫ్ అవుట్, అనుత్తీర్ణత విద్యార్థులను పాఠశాలకు రెగ్యులర్‌గా వచ్చేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు విశ్వరూప, గణేష్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**శివ్వంపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్తా అన్నారు. మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన యాదయ్య బావిలో పడి మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధులతో జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్తా 5 వేల రూపాయల ఆర్థిక సహాయం, నెలకుసరిపడా నిత్యావసరాలకు అందజేశారు. అదే గ్రామానికి చెందిన మన్నె శంకరయ్య అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన శేఖర్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి కాలు, చేతులు విరిగినందున శేఖర్‌ను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సుగుణ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రఘుగౌడ్, రాములు, మహేష్, కృష్ణ, గోపాల్, మన్నె శివరాములు, ఆంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారిగా మహేష్‌చౌహాన్

**మనూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

మండల వ్యవసాయ శాఖ అధికారిగా కె మహేష్ చౌహాన్ బదిలీపై వచ్చారు. ఇంత వరకు ఏటగా విధులు నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డిని వట్‌పల్లి మండలానికి బదిలీ కావడంతో మహేష్ చౌహాన్‌ను ఉన్నతాధికారులు మండలానికి బదిలీ చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని ఆయా కస్టర్‌లలో విధులు నిర్వహించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సిహెచ్ ప్రవీణ్ కుమార్ తోర్నాల్ క్లస్టర్‌కు ఎ వెంకటేశం తుంకూర్ క్లస్టర్‌కు, యం సంధ్యారాణి ధన్వార్ క్లస్టర్‌కు, జి ప్రశాంత్‌లు నియమితులయ్యారు.

## ఖాజాపూర్‌లో దోమల మందు స్ప్రే

**సిర్గాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో బుధవారం దోమల మందును స్ప్రే చేశారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వ్యాధులను నివారించుకునేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ గ్రామస్థులకు సూచించారు. దగ్గు, జ్వరం లాంటి లక్షణాలు కానవస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి వైద్యం చేయించుకోవాలన్నారు.